01ATP24F_01ATP24F.qxd 24-08-2025 PM 11:33 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 25 ఆగష్టు 2025 పేజీలు : 04

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఆడబిడ్డల ఆశీర్వాదంతో సీఎం చంద్రబాబునాయుడు మరింత అద్భుత పాలన అందిస్తారు - స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఉచిత బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున హాజరైన మహిళలు

శింగనమల, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌హై స్కూల్‌లో ఆదివారం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పై స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పల్లె వెలుగు బస్సులో మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. అనంతరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకుపోతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథక ంలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తోందన్నారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ అన్ని విధాలుగా తోడుగా నిలుస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, విద్య, ఐటి శాఖ మంత్రి నారాలోకేష్‌కు నియోజకవర్గ మహిళల తరుపున ఎమబండారు శ్రావణిశ్రీ కృతజ్ఞతలు తెలిపారు. ఉచితంగా బస్సులో వెళ్లి తమ పిల్లలను బడిలో చేర్పించి, తల్లికి వందనం డబ్బులు అందుకుని తిరిగి అదే బస్సులో ఇంటికి వెళ్లి ఉచితంగా అందుకున్న గ్యాస్ సిలిండర్ ద్వారా మంచి వంటలను కుని తినవచ్చని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వాలు చేస్తుంటే ప్రతి పక్ష వైసిపి పార్టీ ప్రతి పనికి తప్పుడు ప్రచారాలు చేస్తోందని ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి శాలిని, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, పుట్లూరు కులశేఖర్‌రెడ్డి, నార్పల వెంకట నరసనాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, లాయర్ ఈశ్వర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గోరంట్ల మారుతి నాయుడు, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, ఎంపిడిఓ భాస్కర్, ఎపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి, సి.వెంకటేష్, మాసుల్ చంద్రమోహన్, బిసి నాగేంద్ర, చెన్నయ్య, సుదర్శన్, ఆయకట్టు సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, నార్పల మాజీ ఎంపిపి ఆకుల అరుణ, మట్లగొంది అనిల్‌కుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ చెల్లా లలిత, ఏపిఎం ఈశ్వరయ్య, డాక్టర్ శంకర్‌నాయక్, బండారు కిన్నెరశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షపై పోరాటం మా ఇంటి నుంచే ప్రారంభమైంది

- పరిటాల కుటుంబానికి కులాలు, మతాలు లేవు: పరిటాల సునీత
- బండమీదపల్లిలో పండుగ వాతావరణంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ
- ముఖ్య అతిథులుగా ఎంపీ పార్థసారథి, పరిటాల శ్రీరామ్..
- దేశానికి ముఖ చిత్రంగా రాజ్యంగం ఉంది.. పరిటాల సునీత
- అందరూ చదువుకుంటేనే అంబేద్కర్ ఆశయ సాధన సాధ్యం: పార్థసారథి

అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపి పార్థసారథి, పరిటాల శ్రీరామ్

ఎం.పి. .పార్థసారథి,ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజా ప్రతినిధులతో టిడిపి నాయకులు

రాప్తాడు, ఆగస్టు 24 ప్రభాతవార్త

కుల వివక్షపై పోరాటం మా ఇంటి నుంచే ప్రారంభమైందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం బండమీదపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం ఎంపీ బి.కే.పార్థసారథి, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. గ్రామానికి వచ్చిన నేతలకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం మధ్య ఊరేగింపు నిర్వహించారు. వందలాదిగా తరలివచ్చిన జనం మధ్య అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే సునీత, పార్థసారథి, శ్రీరామ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి బెంగళూరు నుంచి కూడా పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక్క కులానికి, మతానికి చెందిన వాడు కాదని.. ఆయన అందరి వాడన్నారు. ఆ రోజుల్లో దళితులు చదువుకోవడం అంటే చాలా కష్టంగా ఉండేదని.. కానీ అలాంటి రోజుల్లో ఎన్నో డిగ్రీలు చదివి.. ఆర్థిక శాఖ మంత్రి అయ్యారన్నారు. అంతేకాకుండా ఎంతో విలువైన రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. అప్పట్లో మా గ్రామంలో దళితులు నీరు తాగాలంటే బావిలోకి దిగనిచ్చే వారు కాదని.. దీనిని తొలిసారిగా వ్యతిరేకి ంచింది.. తన మామ పరిటాల శ్రీరాములు అని గుర్తు చేశారు. మా కుటుంబానికి కులం లేదు, మతం లేదన్నారు. మేము ఇప్పటికీ ఎవరు వచ్చినా మా టేబుల్ పై అంతా కలిసి భోజనం చేస్తామన్నారు. కానీ ఇప్పటికీ చాలా చోట్ల దళితులు, బీసీలు అంటూ వేరుగా చూస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యంగా అట్టడుగు వర్గాల వారు బాగుండాలని అంబేద్కర్ తపించారన్నారు. ఆయా కుటుంబాల వారు పిల్లల్ని బాగా చదివించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో కష్టాల్లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చారన్నారు. పింఛన్లు తొలిగించారని కొందరు వైఎస్ఆర్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని.. దీనిని ఎవరూ నమ్మవద్దని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయన్నారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఒక ఆలయం ప్రారంభోత్సవం జరిగినంత ఘనంగా నిర్వహించారన్నారు. అంబేద్కర్ విగ్రహంలో ఉన్న గంభీరమైన చూపు వెనుక ఎన్నో బాధలు ఉన్నాయన్నారు. అంటరానితనం రాజ్యమేలుతున్న సమయంలో ఆయన లండన్ లో 32 డిగ్రీలు చేశారన్నారు. మన దేశానికి వచ్చిన తర్వాత ఒక ఉద్యోగిగా కూడా ఆయన వివక్ష ఎదుర్కొన్నారన్నారు. అలాంటి సమయంలో నోరు లేని వారి కోసం ఒక పత్రికను కూడా స్థాపించారన్నారు. అందుకే మన చదువు సమాజం కోసం అని గుర్తించి రాజ్యంగం రాశారన్నారు. ఆ రోజుల్లో రాజ్యంగం రాసిన తర్వాత రాజకీయాలకు స్వస్థిపలికారంటే ఆయన ఎంత విలువ కలిగిన నాయకుడో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ రోజు దేశానికి ముఖ చిత్రం లాంటి రాజ్యంగం ఉందంటే.. దానికి కారణం అంబేద్కర్ అన్నారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలంటే అన్ని వర్గాల వారు చదువు కోవాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, డబ్బు సంపాదించడంతో పాటు రాజకీయాల్లో కూడా రాణించాలన్నారు. గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా ఐకమత్యంగా ముందుకు సాగించాలన్నారు. గత ఐదేళ్లు అంబేద్కర్ రాజ్యంగం కాకుండా రాజారెడ్డి రాజ్యంగం నడిచిందన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ కావాలని కోరగా.. ఎంపీ అక్కడికక్కడే 20లక్షలు ఎంపీ నిధుల నుంచి ఇస్తామని ప్రకటించారు.

కాల్ లెటర్లు రాలేదు...మెసేజ్లు రాలేదు...!

- ఆందోళన చెందుతున్న మెగా డీఎస్సీ అభ్యర్థులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా విద్యాశాఖ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

నగర శివారు ఆలమూరు రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ పీజీ కళాశాలలో సోమవారం ఉదయం 9 గంటలకు మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభం కానుంది. అయితే ఎంపికైన అభ్యర్థులకు కాల్ లెటర్లు, మొబైల్స్ మెసేజ్లు రాకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ జరుగుతుందా? లేదా? అన్నది అభ్యర్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వము 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి ఏప్రిల్ 20న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. జూన్ 6 నుండి జూలై 2వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. ఆగస్టు 2న ఫైనల్ కీ ను విద్యాశాఖ విడుదల చేసింది. అదేవిధంగా 11న స్కోర్ కార్డు ను కూడా విడుదల చేసింది. 11 రోజులు తర్వాత 22వ తేదీ రాత్రి మెరిట్ లిస్టును కూడా విడుదల చేసింది. ఆ మెరిట్ లిస్టు ఆధారంగా తమకు ఎన్ని మార్కులు వచ్చాయి, తాము అర్హత సాధించామ లేదా అన్నది అభ్యర్థులు తెలుసుకున్నారు. అదేవిధంగా అభ్యర్థులు అర్హత సాధించడంతో ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఎంపికైన అభ్యర్థులకు సోమవారము సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తామని, ఎంపికైన అభ్యర్థులు అన్ని విద్యార్హత సర్టిఫికెట్లతో రావాలని, సూచిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారకంగా ప్రకటించడం జరిగింది. అందుకు సంబంధించి దాదాపు 20 టీమ్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ టీం సభ్యులకు శనివారం సాయంత్రం సర్టిఫికెట్లు పరిశీలన కేంద్రంలో శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను కూడా జిల్లా విద్యాశాఖ సిద్ధం చేసింది. ఎప్పటికైనా అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్ లో కాల్ లెటర్లు వస్తాయని, తమ మొబైల్ కు మెసేజ్లు కూడా వస్తాయని విద్యాశాఖ ప్రకటించింది. అయితే ఆదివారం సాయంత్రం వరకు అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్లు రాలేదు, మొబైల్ కు మెసేజ్ లు కూడా రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. విద్యాశాఖ అధికారులు మాత్రం సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను ఒకరోజు మాత్రమే నిర్వహిస్తామని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యాశాఖ అధికారులను సంప్రదిస్తే టెక్నికల్ సమస్య ఉందని, దానిని రాష్ట్రం ఉన్నత అధికారులు పరిష్కరిస్తున్నారని, రాత్రి లోపు అభ్యర్థులకు కాల్ లెటర్లు, మెసేజ్ లు వస్తాయని చెబుతున్నారని అభ్యర్థులు వాపోతున్నారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ జరుగుతుందా ? లేదా? జరిగితే ఈ ప్రక్రియను మరో రెండు రోజులు పొడిగిస్తారా ?లేదా? అన్నది కూడా అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

సర్టిఫికెట్ల పరిశీలన వాయిదా
డీఈఓ ఎం.ప్రసాద్ బాబు

రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం జరగాల్సిన మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను వాయిదా వేసామని, తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తాము. అభ్యర్థులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

నష్టాల బాటలో వినాయక విగ్రహాల తయారీ వ్యాపారం

-బుక్కింగులు అంతంతమాత్రమే అంటున్న వ్యాపారులు -పెరిగిన ముడి సరకుల ధరలతో చుక్కలనంటుతున్న విగ్రహాలు

రంగులు వేయాల్సిన వినాయక విగ్రహాలు, అమ్మకానికి సిద్ధంగా ఉన్న ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారై వినాయక విగ్రహాల దృశ్యాలు

ఉరవకొండ, ఆగస్టు 24 ప్రభాతవార్త

వినాయక విగ్రహాల తయారీ వ్యాపారం నష్టాల బాటలో పయనిస్తోంది. ముడిసరుకుల ధరలు గణనీయంగా పెరిగిపోయిన పరిస్థితుల్లో శ్రమకు తగ్గ ఫలితం దక్కడంలేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు కురుస్తున్న వర్షాలు నెలన్నర ముందు కురిసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని అంటున్నారు. పంటలు పండి రైతులు సంతోషంగా ఉంటేనే అందరి వద్దకు డబ్బుచేరి వ్యాపారాలు బాగుంటాయని అంటున్నారు. వివరాల్లోకి వెళితే. ఈనెల 27న జరిగే వినాయక చవితి పర్వదినం సందర్భంగా నవరాత్రులు కొలువుదీర్చడానికిగాను వినాయక విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌లో వివిధ ఆకృతుల్లో బొజ్జగణపయ్యలను తయారుచేసి, ఆకర్షణీయమైన రంగులువేసి తయారిదారులు అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నా, పెద్ద ముసలి ముతక అందరూ కలిసి మెలిసి వీధి వీధిన విగ్రహాలను కొలువుదీరి ్చ ఆనందోత్సవాల మధ్య తొమ్మిది రోజులపాటు జరుపుకొనే పండుగ కావండతో గణేష్ విగ్రహాల తయారి వ్యాపారం ఇటీవలి కాలంలో విస్తరించింది. దాదాపు 10 సంవత్సరాల క్రితం వరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు మూడు చోట్ల మాత్రమే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారి కేంద్రాలు ఉండగా ప్రత్యేక, ఆకర్షణీయమైన విగ్రహాలను కొలువుదీర్చడంకోసం భక్తులు ఇతర జిల్లాలకు సైతం వెళ్లి విగ్రహాలను వేలాది రూపాయలకు కొనగోలు చేసి వాటిని ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు భరించిమరీ తమ తమ ప్రాంతాలకు తరలించిన దాఖలాలు అనేకం ఉన్నాయి. అయితే ఈ వ్యాపారం కాస్తా ఐదేళ్ళుగా జిల్లా అంతటా విస్తరించింది. ఒక్క ఉరవకొండ ప్రాంతంలోనే ఐదారు చోట్ల విగ్రహాల తయారీలు జరుగుతున్నాయంటే ఈ వ్యాపార విస్తరణ ఎంత అభివృద్ధి చెందిందో చెప్పవచ్చు. అయితే విగ్రహాల తయారి ఖర్చు భారీగా పెరుగడంచేత

వాటి ధరలు సైతం చుక్కలనంటుతున్నాయి. ఇదిలావుండగా జిల్లాలో సరైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో లక్షలాది ఎకరాల భూములను రైతులు బీడుకు పెట్టుకోవాల్సి వచ్చింది. ఇప్పుడిప్పుడు వర్షాలు పడుతున్నా పంటలు పెట్టే సమయ ం మించిపోయిన ఫలితంగా ఈయేడాది పరిస్థితి మరింత దయనీయంగా మారగా ఆ ప్రభావం వినాయక చవితిపై పడే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి. వినాయకుని విగ్రహాల బుక్కింగ్‌లు సైతం అంతంత మాత్రంగానే సాగుతున్నాయని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా సర్వ విఘ్నాలు తొలగించే విఘ్ననాయకుడి పండుగకు సజావుగా, ప్రజలు అంగరంగ వైభవంగా సంతోషంగా జరుపుకోవాలని కోరుకుందాం.

డీఎస్సీ ఫలితాల్లో.. సత్తా చాటిన నూతిమడుగు యువకుడు

ఉమా మహేష్

కంబదూరు, ఆగస్టు 24 , ప్రభాతవార్త

కంబదూరు మండలం నూతిమడుగు గ్రామానికి చెందిన సూర్యనారాయణ, సులోచనల కుమారుడు భజంత్రి ఉమ మహేష్ అనే యువకుడు ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటాడు. 92.5 మార్కులతో అనంతపురం జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించి ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో స్కూల్ అసిస్టెంట్ పీడీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఇన్నాళ్లకు లక్ష్యాన్ని చేరుకోవడంతో చాలా సంతోషంగా ఉందని ఉమామహేష్ చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు,మిత్రులు ఉద్యోగానికి ఎంపికైన యువకుడిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

బాంబే బ్లడ్‌ను దానం చేసిన పరశురాం

రక్తదానం చేస్తున్న పరశురాం

గుంతకల్లు, ఆగస్టు 24 ప్రభాతవార్త

లక్షల్లో ఏ ఒక్కరికో అరుదుగా వుండే బాంబే బ్లడ్‌ను దానం చేసి మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నాడు పరశురాం. వెస్ట్ గోదావరి జిల్లా ఏలూరు పట్టణానికి చెందిన కె.వి.లక్ష్మీ హైదరాబాద్‌లోని బసవతారక క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు ఓ నెగిటివ్ బాంబే బ్లడ్ అవసరమైంది. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో వెతికినా లభించలేదు. చివరికి పట్టణంలోని "ప్రాణదాత సేవా సమితి" సభ్యుడు పరశురాం గురించి తెలుసుకుని సంప్రదించారు. వెంటనే స్పందించిన పరశురాం అర్ధరాత్రి పట్టణంలోని గోపి బ్లడ్ బ్యాంక్‌కు వచ్చి రక్తదానం చేశాడు. 35వ సారి అరుదైన రక్తాన్ని దానం చేసి పలువురి ప్రశంసలు అందుకున్నాడు. రోగి కుటుంబ సభ్యులు ప్రాణదాత సేవా సమితికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పన్న, హుస్సేన్, హనుమంతు, బర్మశాల రఘు, రవిశంకర్, ఆది, గఫూర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి తరలివెళ్తున్న ఎన్టీఆర్ అభిమానులను అడ్డుకున్న పోలీసులు

లేపాక్షి ఆలయ శిల్పకళ అద్భుతం

సీఎం పర్యటనకు స్థల పరిశీలన

ఆదివాసుల అభ్యున్నతికి తోడ్పాటు అందించండి

4 >>

అరబిక్ రెస్టారెంట్‌లో కల్తీ ఆహారం..

సీజ్ చేసిన అరబిక్ రెస్టారెంట్, అరబిక్ రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్

- కుళ్లిన, పురుగులు పట్టిన చేపలు, చికెన్, మటన్‌తో వంటకాలు
- అధికారుల తనిఖీల్లో గుర్తించి నిర్వాహకులపై కేసులు నమోదు..రెస్టారెంట్ సీజ్
- మున్సిపలక్ కమిషనర్ కిరణ్‌కుమార్

కదిరి, ఆగస్టు 24 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో పేరుమోసిన అరబిక్ రెస్టారెంట్‌లో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సందర్భంలో ఆదివారం కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఒక్కసారిగా అరబిక్ రెస్టారెంట్‌పై మెరుపుదాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఆసక్తికర సంఘటనలు వెలుగులోకి రావడంతో ప్రజలు ముక్కున వేలువేసుకునే పరిస్థితులు నెలకొన్నాయి. సదరు హోటల్ నిర్వాహకులు కుళ్లిన చికెన్, పురుగులు పట్టిన మ టన్ ముక్కలు, చేపలు, కముజు పిట్టల మాంసాలను ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచి అవి వినియోగదారులకు అందిస్తూ ప్రజలకు అనారోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్నారని పలు ఫిర్యాదులు అందడంతో మున్సిపల్ కమిషనర్ ఒక్కసారిగా ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించి రెస్టారెంట్ చేస్తున్న వాటిని బట్టబయలు చేశారు. రంగులు, ఎసెన్స్ పూసిన వంటకాలను తయారు చేస్తూ రాజకీయ నాయకుల అండదండలతో హోటల్ యజమాని తీవ్రస్థాయిలో రెచ్చిపోతున్నట్లు విమర్శలు ఉన్నాయి. సదరు రెస్టారెంట్‌లో నాణ్యత ప్రమాణాలు పూర్తిగా లోపించాయని, వినియోగదారులు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలోనే ఈ దాడులు నిర్వహించినట్లు కమిషనర్ కిరణ్ తెలిపారు. దీంతోపాటు రెస్టారెంట్‌లో కస్టమర్‌తిని వదిలిన మటన్ ముక్కలను మళ్లీ వేడిచేసి మరో కస్టమర్‌కు వేడి చేసి వడిస్తున్నట్లుగా కమిషనర్ తనిఖీల్లో వెల్లడైంది. ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన చికెన్, మటన్, చేపలు పురుగులు పట్టడంతో గడువు తీరిన మసాలార పాకెట్లను వినినయోగించినట్లు అధికారుల తనిఖీల్లో గుర్తించి నిర్వాహకులపై కేసులు నమోదు చేసి రెస్టారెంట్‌ను సీజ్ చేసినట్లు మ ఉన్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలయ్యకు స్థానం

-ఏపి ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ హర్షం

చిలమత్తూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బాలకృష్ణకు పుష్పగుచ్చం అందచేస్తున్న బేకరీ గంగాధర్ (ఫైల్‌ఫోటో)

హిందూపురం ఎమ్మెల్యే "పద్మ విభూషణ్" నందమూరి బాలకృష్ణకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించడం చారిత్రాత్మకమని ఆంధ్ర ప్రదేశ్ ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలుగు చలన చిత్ర రంగంలో 1974లో తాతమ్మకల సినిమాతో మొదలై 50 ఏళ్ల పాటు హీరోగా పౌరాణికం, జానపదం, ఫ్యాక్షన్ తదితర పాత్రలు పోషించి తిరుగులేని కథానాయకుడిగా పేరు గాంచిన బాలయ్యను ప్రేక్షకులు తమ హృదయాల్లో దైవంగా ఆరాధిస్తున్నారని పేర్కొన్నారు. బాలయ్య పేరును ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చేరుస్తున్నట్లు సిఇఒ సంతోష్ శుక్లా బాలకృష్ణకు లేఖ పంపడం తెలుగుజాతికి గర్వకారణమన్నారు. ఇటు రాజకీయంలో అటు సినీరంగంలో తనదైనశైలిలో ప్రత్యేకముద్ర వేసుకున్నారన్నారు. బాలయ్య బాబు భవిష్యత్తులో సినీ, రాజకీయ, సామాజిక సేవా రంగాల్లో మరెన్నో అత్యున్నతమైన శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ బాలకృష్ణకు బేకరీ గంగాధర్ మనసారా శుభాకాంక్షలు తెలిపారు. బాలయ్య స్ఫూర్తితో హిందూపురం ప్రాంతంలో రాజకీయ, సామాజిక సేవా రంగాల్లో తన వంతు సేవలు అందిస్తానని గంగాధర్ పేర్కొన్నారు. బాలకృష్ణకు గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించడం పట్ల మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండలంలోని ఓబులాపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపును శ్రీఆశ్రయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి వారంలో ఒక రోజు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్యాంపుల్లో రోగులకు వైద్య పరీక్షలు, చికిత్స, మందులు ఉచితంగా అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ఆర్థిక భారం లేకుండా ఆరోగ్య సంరక్షణ కల్పించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ మెడికల్ క్యాంపుకు స్థానికుల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సిరివరం మూర్తి, శేఖర్, యువ నాయకులు అవినాష్‌రెడ్డి, లక్ష్మీదేవమ్మ, హరీష్, చంద్రప్ప, పరమేష్, శ్రీఆశ్రయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ శైలజ వెంకటేష్‌కు సన్మానం

శైలజ వెంకటేష్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ కమిటీ

సోమందేపల్లి ఆగస్టు 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బాలాజీ నగర్ చెందిన శైలజ వెంకటేష్ కు గోరంట్ల మండల మార్కెట్ యార్డ్ చైర్మన్గా నియమితులయ్యారు, ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలోని వెంకటేష్ నివాసంలో రాష్ట్ర ఎంఆర్పిఎస్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు, ఇందులో భాగంగా శైలజ వెంకటేష్ను రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కమిటీ చైర్మన్ బి సి ఆర్ దాస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీ సభ్యులందరూ కలిసి శైలజా వెంకటేష్ కు శాలువా కప్పి పూలమాలతో సన్మానించి అభినందించారు, నేటి కాలంలో బడుగు బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు గుర్తింపు ఇస్తున్నారని, మా ఎస్సి కులానికి చెందిన వ్యక్తులకు చైర్మన్ పదవి ఇవ్వడం ఎంతో సంతోషదగ్గ విషయమని, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కి ఎమ్మార్పీఎస్ కమిటీ తరఫున ధన్యవాదాలు అన్నారు, ఈ కార్యక్రమంలో డబ్బాల శ్రీరాములు, హనుమంతు, శ్రీనివాసమూర్తి, పెద్దన్న, మూర్తి, చిన్న, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, సూర్యనారాయణ, అంజి, జనసేన వీర మహిళ వరలక్ష్మి, పెయింటర్ రామాంజి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దాం

అమరాపురం ఆగస్టు 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని హేమావతి ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమం నందు పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడుతిప్పేస్వామి, రిటైర్డ్ హెడ్మాస్టర్ లింగప్ప, కృష్ణారెడ్డి, నాగరత్న , సురేఖ, విశ్వనాథ్, గోపిక, అరుణ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని అప్పటి గురువులు పేర్కొన్నారు. వివిధ ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు గత అనుభవాలను ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ బృందానికి శాలువా పూలమాలలతో ఘనంగా చేశారు.

పూర్వ విద్యార్థుల దృశ్యం

రైతు బిడ్డకు డీఎస్సీలో ఐదో ర్యాంకు

బత్తలపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త

బత్తలపల్లికి చెందిన బాలగొండ వీరనారప్ప డీఎస్సీ ఫలితాలలో సత్తా చాటారు. సాధారణ రైతు కూలీ కుటుంబానికి చెందిన వీరనారప్ప, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) విభాగంలో జిల్లా స్థాయిలో 5వ ర్యాంకు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. వీరనారప్ప ఇటీవలనే శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు. డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ ర్యాంకుతో పాటు, టీజీటీలో 114వ ర్యాంకు, పీజీటీ విభాగంలో 94వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. వీరనారప్ప విజయం పట్ల పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. సాధారణ రైతు కూలీల కుమారుడు ఇంతటి విజయం సాధించడం ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని వారు కొనియాడారు.

వీరనారప్ప

ఆర్ డి టిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది

- రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బి ఎస్ ఆర్ దాస్

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బి ఎస్ ఆర్ దాస్

పెనుకొండ ఆగస్టు 24 ప్రభాతవార్త

రాయలసీమలో నిరంతరం అనగారినతాడిత పీడత ప్రజల కోసం కొన్ని దశాబ్దాలుగా పనిచేసిన ఆర్డిటిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర ఎంఆర్పిఎస్ అధ్యక్షులు బి ఎస్ ఆర్ దాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్ అండ్ అతిథి గృహంలో ఆర్ డి టి సేవ్ రౌండ్స్ టేబుల్ సమావేశం ప్రముఖ దళిత నాయకులు రాష్ట్ర బిజెపి నాయకులు గోపీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ మేరకు 15.09.2025న ఉమ్మడి జిల్లాల నుండి ఆర్డిటి పరిరక్షణ అఖిలపక్ష కమిటీ ద్వారా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగా ర్యాలీఅనంతపురం ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ నుండి ప్రారంభించి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం వరకు కొనసాగుతుందన్నారు. ఆదిశగా జనసమీకరణ కు ప్రతి ఒక్కరూ సహకరించి స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శి టి.రామాంజనేయులు. ఎమ్ ఎన్ మూర్తి ఎంఆర్పిఎస్ నాయకులు రాయలసీమ జిల్లాల కన్వీనర్ దామాజీపల్లి శ్రీరాములు మాజీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, సూర్యనారాయణ , క్రిస్తప్ప శెట్టిపల్లి గంగాధర్, రాము, బీసీవీ అధ్యక్షులు శివరామకృష్ణ ,ఎస్సీ,ఎస్టీ,ఐక్యవేదిక అధ్యక్షులు సాకే హరి, జిల్లా మాలమహానాడు అధ్యక్షులు, సుగ మంచి శ్రీనివాసులు ఎల్లన్న,బీసీవి రవికుమార్, రొద్దం బాబు , తిమ్మాపురం నరసింహులు, రొద్దం శ్రీనా, జిల్లా సభ్యులు రామాంజినప్ప,బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్రానాయకులు ఆదినారాయణ, లు పాల్గొన్నారు

న్యాయం చేయాలని రైతు విన్నపం

అమరాపురం ఆగస్టు 24 ప్రభాతవార్త

హనుమంతరాయ

మండల పరిధిలోని దేవగానపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ రైతు హనుమంతరాయ విద్యుత్ సప్లై కోసం రెండేళ్లుగా పోరాటం చేస్తున్నారని ఆయన తనకు న్యాయం జరగలేదని అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలని కోరాడు. రైతు తెలిపిన వివరాల ప్రకారం తనకున్న 2.5 ఎకరాల పొలంలో రెండేళ్ల క్రితం బోరు వేశానని విద్యుత్ సప్లై కోసం విద్యుత్ స్తంభాలు మరియు వైరు లాగడానికి తన పొలం పక్కలోనే ఉన్న రైతు అడ్డుపడడం ద్వారా తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దాదాపు 3 లక్షల రూపాయలు అప్పు చేసి బోరు వేశానని పేర్కొన్నారు. విద్యుత్ సర్వీసు తో పాటు ట్రాన్స్ఫార్మర్ ని కూడా అధికారులు మంజూరు చేశారని అయితే పొలం పక్కలోనే ఉన్న బండే రామేలింగప్ప అనే రైతు తనకు విద్యుత్ సప్లై తీసుకోవడానికి విద్యుత్ స్తంభాలు ద్వారా విద్యుత్ వైరును లాగకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రైతు పేర్కొన్నాడు. గ్రామస్తులు పంచాయతీ చేసి పొలం గట్టు పైన విద్యుత్ స్తంభాలను గత రెండు రోజుల క్రితం నాటినామని, ప్రస్తుతం వైరు లాగడానికి అభ్యంతరం తెలియజేస్తూ నాకు తీవ్ర అన్యాయం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా తాను విద్యుత్ సప్లై కోసం పోరాటం చేస్తున్నానని అడ్డు పడుతున్న రైతు నుండి తనకు న్యాయం చేసి విద్యుత్తు వైరు లాగే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. సదరు రైతు విద్యుత్ వైర్ లాగడానికి అభ్యంతరం తెలియజేస్తే మాత్రం ఆత్మహత్య శరణ్యమని ప్రస్తుతం బోరువెయ్యడానికి తీసుకున్న అప్పు ,వడ్డీ కూడా చెల్లించలేని దీనస్థితిలో ఉన్నానని అధికారులు దీనిపై స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు. రెండేళ్ల నుండి తాను విద్యుత్తు సప్లై లేక బోరుకు మోటార్ బిగించలేక కష్టాల ఊబిలో ఊరుకోపోయానని తమరు న్యాయం చేసి దళిత నిరుపేద రైతు కు న్యాయం చేయాలని ఆయన చేతులు జోడించి వేడుకుంటున్నాడు.

గణపతి చతుర్థికి గణనాథులు సిద్ధం

అగళి, ఆగస్టు 2 ప్రభాతవార్త

సిద్ధమైన గణనాథులు

గణపతి చతుర్తికి గౌరి గణేష పండుగ సందర్భంగా వీధి వీధిలోనూ గణనాథులకు మంటపాలు ఏర్పాటు చేసి గణపతులను కూర్చోపెట్టడానికి గణపయ్యలు సిద్ధమయ్యాయి. మండల కేంద్రంలో పండుగను పురస్కరించుకుని చిన్న, పెద్ద అనే తేడా లేకుండా చిన్న పెద్ద అని తేడా లేకుండా మట్టితో ఏర్పాటు చేసుకుని అమ్మడానికి సిద్ధంగా పెట్టుకున్నారు. గణపతి పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా జరపడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 9 రోజులు, 11 రోజులు, 21 రోజులపాటు గణనాథులకు పూజలు నిర్వహించి అనంతరం బొజ్జగణపయ్యలను నిమజ్జనం చేయడానికి అంతా సిద్ధపడుతున్నారు.

నీట్‌లో సత్తా చాటిన రైతు బిడ్డ

అగళి, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామానికి చెందిన రైతు కామరాజు, సరోజమ్మ దంపతుల కుమారుడు కె.పవన్‌కుమార్ జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్)లో 121433 ర్యాంకుతో స్టేట్ ర్యాంకులో 720కు గాను 458 మార్కులు సాధించి ఉత్తీర్ణుడయ్యారు. ఇరిగేపల్లికి చెందిన కామరాజు అనే రైతు తనకున్న కొద్దిపాటి భూమిలో సాగు చేస్తూ తన కొడుకును చదివించాడు. పవన్‌కుమార్ తన తండ్రి కష్టాన్ని కళ్లారా చూసి పెరిగాడు, తల్లిదండ్రుల కష్టానికి ఒక గుర్తింపు తేవాలన్న ఉద్దేశ్యంతో కష్టపడి చదివి తొలి ప్రయత్నంలోనే నీట్‌లో ఉత్తీర్ణత సాధించి ఎంబిబిఎస్ సీటు సాధించారు. పవన్‌కుమార్ ప్రాథమిక విద్యను అగళిలోని విజ్ఞాన భారత కాన్వెంట్‌లో విద్యను అభ్యసించాడు. ఆరు నుంచి 10వ తరగతి వరకు హిందూపురంలోని సరస్వతి విద్యా మందిరంలో చదివాడు. 10/10 మార్కులు సాధించాడు. అనంతరం ఇంటర్‌ను తిరుపతిలోని చైతన్య కళ్ళాశాలలో చదివి 94 శాతం వెయ్యిమార్కులకుగాను 921 మార్కులు సాధించాడు. పవన్‌కుమార్ తండ్రి ఒక రైతు తల్లి సరోజమ్మ ఒక గృహిణి, అతనికి వచ్చిన ర్యాంకును బట్టి చిత్తూరు జిల్లాలో బాలాజీ తిరుపతి రేణిగుంట ప్రభుత్వ వైద్య కళాశాలలో అడ్మిషన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. పవన్‌కుమార్ ఎంబిబిఎస్ సీటు సాధించడంతో ఇరిగేపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మారుమూల పల్లెటూరిలో చదివి డాక్టర్ కాబోతున్నాడని అగళి విజ్ఞాన భారతి కరస్పాండెంట్ కాంతరాజు, మధూడి పాఠశాలలో పని చేస్తున్న తిమ్మప్ప, గ్రామస్తులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిలమత్తూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండలంలోని 44వ జాతీయ రహదారి కమ్మయ్యగారిపల్లి క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గోరంట్ల మండలం పుల్లగుర్లపల్లికి చెందిన ఆంజనేయులు (50) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కమ్మయ్యగారిపల్లికి పని నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణంలో హైవే ప్రక్కన వున్న పంజాబి డాబా వద్ద రోడ్డు దాటే క్రమంలో అనంతపురం వైపు నుండి వస్తున్న కారు ఢీకొనడంతో ఆంజనేయులు కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని 108లో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్టు ధృవీకరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

రూ.13.46 లక్షల విలువ గల 52.2 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

బత్తలపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టి రికార్డుల్లో తేడాలు ఉన్న రూ.13,46,354లు విలువగల 52.2మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలును నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని హనుమాన్ ట్రేడర్స్, మోహన్ ట్రేడర్స్, మంజునాథ ట్రేడర్స్తో పాటు తొమ్మిది దుకాణాల్లో మండల వ్యవసాయాధికారి ఓబిరెడ్డి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో హనుమాన్ ట్రేడర్స్లో రూ.5,13,954లు విలువ చేసే 24.88 మెట్రిక్ టన్నులు, మోహన్ ట్రేడర్స్లో రూ.7.28,000లు విలువగల 23 మెట్రిక్ టన్నులు. మంజునాథ ట్రేడర్స్ లో రూ.1.04.400లు విలువగల 2.9 మెట్రిక్ టన్నుల ఎరువులు రికార్డుల్లో తేడాలు ఉండడంతో అమ్మకాలను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసామన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ డీసీటీఓ సురేష్ కుమార్, విజిలెన్స్ ఎస్ఐ గోపాలుడు, బత్తలపల్లి ఏఓ ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులుగా అర్హత సాధించిన రైతు బిడ్డలు

నాగమణి

గుడిబండ ఆగస్టు 24 ప్రభాతవార్త

ఇటీవల వెలువడిన డిఎస్సీ ఫలితాల్లో మండల పరిధిలోని కెఎన్ పల్లి గ్రామానికి చెందిన చిక్కీరప్ప, రంగమ్మ దంపతుల కుమార్తె నాగమణి అర్హత సాధించి ఉపాధ్యాయ వృత్తికి ఎంపికైంది. అలాగే చిగతుర్పి గ్రామానికి చెందిన నాగలింగప్ప, లక్ష్మమ్మ దంపతుల కుమార్తె భవ్య డిఎస్సీ ఫలితాల్లో సత్తా చాటి ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టడంతో వారి బంధువులు స్నేహితులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీరు సాధారణ రైతు కుటుంబంలో జన్మించి డిఎస్సీ ఫలితాల్లో సత్తా చాటడంతో పలువురు అభినందించారు.

మానసిక ప్రశాంతత కోసమే ఆటల పోటీలు

- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య

ఆటల పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త

చిన్నారుల మానసిక ప్రశాంతత కోసమే ఈ ఆటల, పోటీలు నిర్వహిస్తామని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య అన్నారు,ఆనందంగా ఆహ్లాదకరంగా చిన్నారుల ఆటల పండుగ అలరించేలా, చిన్నారుల ఆటలు పండుగ, ఆదివారం, టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి,స్థానిక సివైఆర్సి ప్రాంగణంలో టింబక్టు కలెక్టివ్ చిగురు ఆధ్వర్యంలో చిన్నారుల ఆటలు పండుగ ఎంతో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య మాట్లాడుతూ.. పిల్లలందరూ ఆనందంగా ఆటలు ఆడుకుని చదువులలో కూడా అభివృద్ధి చెందాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య తెలిపారు. ఆటలు ఆడటం అనేది పోటీల కోసం కాదని ఆటలు ఆనందించడం కోసం మానసిక ప్రశాంతత కోసం ఆడుకోవాలని పిల్లలందరూ కూడా గెలుపు ఓటమిలకు అతీతంగా ఆనందంగా గడపడం కోసమే ఆటలు ఆడుకోవాలని అలాంటి స్ఫూర్తిని ప్రోత్సహించడం కోసం టింబక్టు కలెక్టివ్ సంస్థ చిగురు కార్యక్రమం గత 30 సంవత్సరాలుగా ఆ టల పండుగ నిర్వహించడం జరుగుతుందని మొగ్గ కోఆర్డినేటర్ రామన్న తెలిపారు, ఈ సందర్భంగా పిల్లలచే పిల్లల కొరకు ప్రచురిస్తున్న చిన్నారి నేస్తం 30వ సంచికను ఆర్ట్ అండ్ డిజైనింగ్ కోఆర్డినేటర్ అడవి రాముడు ఆధ్వర్యంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంచులాట, కప్పగంతులాట, లెమన్ అండ్ స్పూన్,లాంగ్ జంప్, మ్యూజికల్ చైర్స్, ఐదు రకాల ఆటలు ఆడించారు ఇందులో గెలుపొందిన వారికి మెడల్స్ అందించారు. ఆటల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అలాగే ప్రాచీన కలయిన చెక్కభజన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో చిగురు మేనేజర్ విజా సతీష్ కోఆర్డినేటర్ పూర్ణిమ మోహన్, యామిని, అబ్దుల్లా కార్యకర్తలు, పిల్లలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అగళి జట్టు

అగళి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మెమెంటోను అందుకుంటున్న విజేత జట్టు

ఇషా గ్రామోత్సవం ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్‌లో 22 జట్లు పాల్గొనగా, తుది పోరులో అగళి, తరిమెల జట్లు తలపడగా, అగళి వాలీబాల్ జట్లు విజేతగా నిలిచింది. అగళి వాలీబాల్ జట్టు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో విజయవాడలో జరగబోయే వాలీబాల్ వాలీబాల్ టోర్నీకి అర్హత సాధించిందని అగళి జట్టు నాయకుడు యశ్వంత్ తెలిపారు. ఈ జట్టులో మారుతి, అశ్వర్థ్ఖాన్, లోహిత్, నవీన్‌కుమార్, మంజు, నరసింహ, కరియన్న తదితరులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జూనియర్ అసిస్టెంట్ నుండి టీచర్‌గా

చిలమత్తూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

శిరీష (ఫైల్‌ఫోటో)

చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న మండలంలోని పెడబల్లి గ్రామానికి చెందిన రైతు దంపతులు ఓబులరెడ్డి, రత్నమ్మల కుమార్తె శిరీష డిఎస్‌సి ఫలితాల్లో ఎస్‌జిటి పోస్టులో 50వ ర్యాంక్ సాధించింది. శనివారం విడుదలైన ఫలితాల్లో ఎంపిక కావడంతో రెవెన్యూ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

శిల్పారామంలో సాంస్కృతిక వారాంత కార్యక్రమం

నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యము) ఆగస్టు 24 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం భరతనాట్యం నృత్య ప్రదర్శన ఆకట్టుకుందాని పుట్టపర్తి శిల్పారామం పరిపాలన అధికారి ఖాదర్ వలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నై అంబత్తూర్‌కు చెందిన శ్రీ నవరస నాట్య కళాలయం విద్యార్థులు గురువు హేమమాలిని రాజ్మోహన్, ఎం.ఏ డాన్స్ మార్గదర్శకత్వంలో వివిధ నృత్యాలు ప్రదర్శించారు. అందులో ప్రదర్శించిన నృత్యాలు పుష్పాంజలి, జతీస్వరం, అయ్యప వర్ణం, మీనాక్షి థాయే, కృష్ణ భజనతో పాటు మొత్తం 15 పాటలకు నృత్య ప్రదర్శనలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎం ఆర్ రక్షేతా, వి. పూజా శ్రీ, ఎస్. రిక్షిధ, జె. ఎలవరసి, ఎం. సాధన శృతి, కె. మధుమిధ, చార్వి సంతోషకుమార, ఎస్. శశిని, ఎస్.యు. శ్రీధన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేక్షకులు ప్రదర్శనను ఎంతో ఆదరణగా వీక్షించారు అని తెలిపారు.

పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఆగస్ట్ 24 ప్రభాతవార్త

సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ సహకారంతో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ శ్రీమతి డాక్టర్ ఎస్ నిర్మల మురళి చేతుల మీదగా పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. నగర శివారులోని అంజనమ్మ వారి కుమారుడు మేస్త్రి పని చేస్తూ 15 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డాడు. మెడకు కాళ్లుచేతులకుగాయాలయ్యాయి. అతను పనికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాడు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన నిర్మలమురళి ఆదివారం పుట్టినిల్లు ఆశ్రమంలో రెండు నెలలకు సరిపడా 37 రకాల నిత్యవసర వస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్ అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ రేపటి రోజున రేకీ మాస్టర్ టిబెట్ యోగి శ్రీశ్రీశ్రీ మీలారేపా జయంతిని పురస్కరించుకొని ఈకార్యక్రమాన్ని నిర్వహించా మన్నారు. మీలారేపా రేకి నేర్పించటం, ధ్యానం నేర్పించడం, రేకీ శక్తితో ఇతరులకు నిత్యం సహాయం చేసేవారు. ఆరోగ్యపరమైన సలహాలతో పాటు అన్నదానం చేసేవారు. ఎల్లప్పుడూ ఇతరుల మేలు కోరుతూ వారిని సన్మార్గంలో నడిపించాలని నిరంతర సాధన చేసిన గొప్ప యోగి అని గుర్తు చేసు కున్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన ట్రస్ట్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో సాంస్కృతిక వారాంత కార్యక్రమం

అనంతపురం రూరల్,ఆగస్టు 24 ప్రభాతవార్త

నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

అనంత రూరల్ మండలం రాజీవ్ కాలనీ పంచాయ

క్రికెట్‌టోర్నీలో సత్తా చాటిన ఎన్‌పికుంట టీం



గెలుపొందిన జట్టును అభినందిస్తున్న యుటిఎఫ్ నేతలు

నంబులపూలకుంట, ఆగస్టు 24 ప్రభాతవార్త

యూటీఎఫ్ క్రికెట్ టోర్నీ ఫైనల్లో ఎన్‌పికుంట యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో పెనుగొండలో జరుగుతున్న జిల్లా స్థాయి ఉపాధ్యాయుల క్రికె ట్ టోర్నీలో ఎన్‌పీ కుంట క్రికెట్ జట్టు హిందూపురం జట్టుపై 11పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్లో ప్రవేశించింది. ఫైనల్లో ఈ జట్టు రొడ్డం జట్టుతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా కెప్టెన్ చందు ఎంపికయ్యాడు. ఈ మ్యాచ్‌లో మెంటర్ గంగాధర్ రెడ్డి, శ్రీనివాసులు, నాగరాజు నాయక్, ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపితోనే ప్రజా సంక్షేమం సాధ్యం

- జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

గిరిజన సలహా మండలి సభ్యుడిని సన్మానిస్తున్న ఈటిఎఫ్ అధ్యక్షుడు వెంకటరామయ్య

అనంతపురం సిటీ, ఆగస్టు 24 ప్రభాతవార్త

బిజెపితోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రా జేష్ పేర్కొన్నారు. ప్రధాన మం త్రి నరేంద్రమోదీ నాయ కత్వం లో కేంద్రంలో 11 ఏళ్లు బిజెపి ప్రభుత్వం పూర్తి అయిన సంద ర్భంగా బిజెపి చేపట్టిన ప్రజా సంక్షేమం, అభివృద్ధిని వివరించే బ్రౌ చర్లను ఇంటింటికీ అందించే కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ప్రధాన కార్య దర్శి అశోక్‌రెడ్డిలు పాల్గొన్నారు. నగరంలోని రాణి నగర్, రైల్వే స్టేషన్, రెవె న్యూ కాలనీలలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను వారు పంపిణీ చేశారు. బిజెపి తోనే ప్రజా సంక్షేమం అమలు అవుతోందని వారు ప్రజలకు వివరిం చారు. కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మారుతి, గోవిందు ప్రసాద్‌తో పాటు జిల్లా కార్యదర్శి నాగేంద్ర, నాయకులు చిరంజీవి, భీమశేఖర్, చక్రధర్ యా దవ్, దిలీప్, శ్రీనాథ్, అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే భవన్ కు నిధులు మంజూరుకు ఎమ్మెల్యే భరత్ రెడ్డికి వినతి

ఎమ్మెల్యే భరత్ రెడ్డి కి వినీతిపత్రం అందజేస్తున్న మృత్యుంజయ స్వామి

ఎమ్మెల్యే భరత్ రెడ్డికి ట్రస్ట్ అధ్యక్షుడు మృత్యుంజయ స్వామి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బళ్లారి, ఆగస్టు 24(ప్రభాతవార్త):

శ్రీ పంచాక్షరి మార్షల్ ఆర్ట్స్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో బళ్లారిలో నిర్మించనున్న కరాటే భవన్ కు నిధులు అందించాలని కోరుతూ నగర ఎమ్మెల్యే భరత్ రెడ్డికి ట్రస్ట్ అధ్యక్షుడు మృత్యుంజయ స్వామి వినతి పత్రం సమర్పించారు. శ్రీ పంచాక్షరి మార్షల్ ఆర్ట్స్ ట్రస్ట్ గత 25 సంవత్సరాలుగా బళ్లారి నగరంలోని విద్యార్థులకు ఉచితంగా కరాటే, యోగా మరియు ధ్యాన శిక్షణను అంది స్తోంది, ఇది వారి ఆత్మరక్షణపై విశ్వాసాన్ని పెంచింది. ఆధునిక శైలి కరాటే శిక్షణకు ఏర్పాట్లు చేయడం మరియు ప్రత్యేక శిక్షణ అందించడానికి కరాటే భవన్ నిర్మించడం ద్వారా వారికి మరింత శిక్షణ అందించడానికి ట్రస్ట్ ముందుకు వచ్చిందను దీనికి తగినన్ని నిధులు మం జూరు చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తిని అంగీకరించిన ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి సానుకూలంగా స్పందించి జిల్లాలోని అన్ని క్రీడలకు సహాయం, సహకారాన్ని అందిస్తానని కరాటే భవన్ కు మరిన్ని నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చానల్ శేఖర్, కరవే అధ్యక్షుడు అంగడి శంకరప్ప, గంగావతి వీరేష్, శబరి రవిచంద్ర, హుబ్బల్లి రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యపై క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు

రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరును అధికారులకు చూపిస్తున్న కాలనీవాసులు

కంబదూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త

కంబదూరు మండలం ములుకనూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో భూగర్భ డ్రైనేజీ కాలువలు నిర్మించాలని పలువు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో శనివారం సాయంత్రం ఎంపీడీవో సూర్యనారాయణ , పంచాయతీ కార్యదర్శి మహేష్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ములుకునూరు గ్రామంలో ఎస్సీ కాలనీ రోడ్లను పరిశీలించారు. డ్రైనేజీ కాలువలు లేక రోడ్లపైనే మురుకునీరు ప్రవహిస్తూ ఉండడంతో పలువురు అనారోగ్యాలకు గురవుతున్నట్లు కాలనీ వాసులు అధికారుల దృష్టికి ఈ సందర్భంగా తీసుకెళ్లారు. ప్రజా సంఘాల నాయకుడు డాబా రమేష్ మాట్లాడుతూ పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టాలని రెండు నెలల క్రితం ఎమ్మెల్యే సురేంద్రబాబు అధికారులను ఆదేశించినప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. కావున అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో సూర్యనారాయణ డ్రైనేజీ కాలువలు నిర్మించడానికి తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

ఎస్‌సి, ఎస్‌టి ప్రజా సమాఖ్య నూతన కమిటీల ఎన్నిక

ఎస్‌సి, ఎస్‌టి ప్రజా సమాఖ్య నూతన కమిటీల ఎన్నిక

తాడిపత్రిటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఆదివారం టి.శ్రీనాథ్ అధ్యక్షతన ముఖ్య అధ్యక్షులుగా వ్యవస్థాపక అధ్యక్షులు మద్దులచెరువు మల్లి రాష్ట్ర సీనియర్ నాయకులు హాజరై తాడిపత్రి నియోజకవర్గం మరియు శింగనమల నియోజకవర్గ ఎస్‌సి, ఎస్‌టి ప్రజా సమాఖ్య నూతన కమిటీలను ఎన్నుకున్నారు. నియోజకవర్గ కమిటీల్లో భాగంగా తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా జె.నారాయణ, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా పి.నాగార్జున, తాడిపత్రి మండల అధ్యక్షులుగా బి.సోమన్న, నగర అధ్యక్షులుగా జె.పీర య్య, తాడిపత్రి మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గురుప్రసాద్, కార్యదర్శి రంగా, ఉపాధ్యక్షులుగా ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, మం డల కార్యదర్శి శివ రంగన్న, తాడిపత్రి మండల యువసేన అధ్యక్షుడు మహేంద్ర, తాడిపత్రి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు అడివన్న, శింగనమల నియోజకవర్గం సంబంధించి, పుట్లూరు మండల అధ్యక్షునిగా నాగభూషణ, మండల ప్రధాన కార్యదర్శిగా రంగయ్య, మండల ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, సైకిల్ రాముడు, పుట్లూరు మండల గౌరవ అధ్యక్షులుగా, పుట్లూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రంగనాథ్, మండల కార్యవర్గ సభ్యుడు పెద్దిరాజు ఏకగ్రీవ ంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌సి ఎస్‌టి ప్రజా సమాఖ్య సీనియర్ నాయకులు కల్లూరి ప్రసాద్‌బాబు, దిన్నె శరత్‌బాబు, మన్నల పెద్దిరాజు, రమేష్, చిరంజీవి, పెద్దన్న, నారాయణస్వామి, పుల్ల య్య, సాయి, పవన్‌కళ్యాణ్, యేసు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె వాండ్ల పల్లిలో బాబు షూరిటీమోసం గ్యారెంటీ" క్విఆ ర్ కోడ్ కార్యక్రమం

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మండల కన్వీనర్ మండెం రవి కుమార్ రెడ్డి.

నల్లచెరువు, ఆగస్టు 24 ప్రభాతవార్త.

మండల పరిధిలోని లోని ఓరువాయి పంచాయితీ పరిధిలోని పల్లెవాండ్ల పల్లిలో వైయస్సార్ సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగ న్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కదిరి నియోజకవర్గం సమన్వయ కర్త బియస్ మక్బుల్ అహమ్మద్ గారి ఆదేశాను సారం క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నల్లచెరువు మం డల వైసీపీ పార్టీ కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కన్వీనర్ మరియూ వైసీపీ సీనియర్ నాయకుడు బండ్రేవు నరసిం హారెడ్డి, పల్లె వెంకటరెడ్డి పంచాయతీలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్య కర్తలు గ్రామం లోని ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు నాయవం చన గురించి వివరించారు. ఈ కా ర్యక్రమంలో మాజీ టెంపు ల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి, మా జీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, మా జీ సర్పంచులు నరసిం హా రెడ్డి, రమణారెడ్డి, సీనియర్ నాయకులు పోరెడ్డి వెం కటరెడ్డి, మాజీ సింగిల్ విం డో డైరెక్టర్లు ఆది మూర్తి, జేసీబి సూరి, జనరల్ సెక్రటరీ లక్ష్మీ పతి, నరసింహారెడ్డి, శివారెడ్డి, తదితరులు వైయ స్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.

30న జరిగే సంచార విముక్త దినోత్సవానికి తరలిరండి

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఈ నెల 30వతేదీ విజయవాడలో జరిగే సంచార విముక్త దినోత్సవానికి తరలిరావాలని బిజెపి నాయకులు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ తాడి పత్రి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని బేడ బుడగ జంగాల కాలనీలో ఆదివారం సంచార జాతుల వారికి కరపత్రాలు పంపిణీ చేయడం జరింది. ఈ సందర్భంగా బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ అంకాల్‌రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ సంచార జాతుల కోసం భారతీయ జనతా పార్టీ ఈ నెల 30,31 తేదీల్లో విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు "విముక్త జాతుల దినోత్సవాన్ని" జరుపు కునేలా స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రయ్య, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ నారా యణస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి జూటూరు ఓబిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, మైనార్టీ రూరల్ అధ్యక్షులు జమాల్‌వలి, చంద్ర పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ కార్యక్రమానికి తరలివెళ్లిన మండల నాయకులు

శింగనమలకు తరలివెళుతున్న దృశ్యం

యల్లనూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

శింగనమల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన స్త్రీ శక్తి పథకం విజయోస్తు సభ సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ కార్యక్రమానికి యల్లనూరు నుండి మండల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు పెద్దఎత్తున మహిళలు బస్సులో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు అనీల్‌కుమార్, టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, సర్పంచు కుళ్లాయప్పనాయుడు, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, సదాశివారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై..మనసు వికలమై..!

ఆత్మహత్య చేసుకున్న జయకృష్ణ

యాడికి, ఆగస్టు 24 ప్రభాతవార్త

యాడికి మండలం ఓబుళాపురం గ్రామానికి చెందిన జయకృష్ణ (22) ప్రేమ విఫలమై ఆదివారం ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఓబుళాపురం గ్రామానికి చెందిన బాలగంగయ్య కుమారుడు జయకృష్ణకు కోనఉప్పలపాడుకు చెందిన ఓ యువతితో ఏడాది కిందట వివాహం నిశ్చయం అయింది. ఆ తరువాత తాను స్థిరపడటానికి మరో రెండు సంవత్సరాల గడువు కావాలని జయకృష్ణ కోరడం, ఆ యువతి తల్లిదండ్రులు వేచి చూడలేక ఇటీవల ఆ యువతికి వివాహం చేసేయడం జరిగిపోయింది. దీంతో మనస్థాపానికి గురై శనివారం రాత్రి తల్లిదండ్రులు ఇంటి బయట నిద్రిస్తుండగా జయకృష్ణ ఇంటి పైకప్పుకున్న ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం తెల్లవారుజామున నిద్రలేచిన తల్లిదండ్రులకు కొడుకు విగతజీవిగా కనిపించడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని శ్రీవివేకానంద పాఠశాల ఆవరణంలో ఆదివారం బిందు అనే విద్యార్థినికి ఆర్థికసాయం అందచేశారు. తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా చదువుతున్న గుంతకల్లు మండలం తిమ్మాపురం గ్రామంలో తండ్రిని కోల్పోయిన విద్యార్థిని బిందు హాస్టల్ ఫీజు, పుస్తకాల కొనుగోలు కొరకు ఆమె తల్లి రాధమ్మకు 25 వేల రూపాయలను ఎంఇఒ-2 రామగో విందరెడ్డి చేతుల మీదుగా అందచేశారు. అనంతరం రామగోవిందరెడ్డి మాట్లాడుతూ సేవా సంస్థ పేదల కొరకు విద్యార్థుల కొరకు సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని సంస్థ సభ్యుల కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు, గౌరవ అధ్యక్షులు గురప్ప, ప్రధాన కార్యదర్శి రామేశ్వ ర్‌రెడ్డి, కన్వీనర్ శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారబో యిన శంకర్, ట్రెజరర్ శ్రీరంగయ్య, ఉపాధ్యక్షులు కుమారస్వామి, శ్రీనివాసులు, నాగభూషణరావు, చంద్రమోహన్, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైకాపా బలోపేతంపై దృష్టి సారించండి

వైకాపా రచ్చబండ కార్యక్రమం దృశ్యం

అమరాపురం ఆగస్టు 24 ప్రభాతవార్త

మండలంలో 11 పంచాయతీల్లో వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా హ లుకూరు నందు మండల వైకాపా ఇంచార్జ్ సుధీర్ రెడ్డి, రాష్ట్ర వైకాపా బిసి విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వైకాపా పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వివరించాలని వారు కోరారు. నేడు మడకశిరలో జరిగే నియోజకవర్గస్థాయి సమావేశంలో ముఖ్య వైకాపా నాయకులు, రాష్ట్ర స్థాయి నాయకులు విచ్చేస్తున్నందువల్ల గ్రామస్థాయి కమిటీల్లో ఉన్న సభ్యులు, వైకాపా ముఖ్య నాయకులు హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ త్రీలోక్నాథ్, నియోజకవర్గ వైకాపాల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, సీనియర్ నాయకులు రామ్మూర్తి, శివరం సర్పంచ్ చిత్తన్న,గంగాధరప్ప, దివాకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బసవనపల్లిలో కన్వీనర్ శివకుమార్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఇందులో సర్పంచ్ నరసింహమూర్తి, ఎంపీటీసీ నరసింహమూర్తి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. వలసలు పంచాయతీ వైకాపా కన్వీనర్ నాగేంద్రప్ప అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం జరుగగా ఇందులో సర్పంచ్ జితేంద్ర, వైస్ సర్పంచ్ నవీన్, శివలింగప్ప, మను, వార్డ్ మెంబర్ మంజునాథ్, పరమేశ్వరప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. తమ్మడేపల్లి నందు పంచాయతీ కన్వీనర్ సదానంద గౌడ్ అధ్యక్షతన సమావేశం జరగగా ఇందులో ఒక్కలిగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీర క్యాథరాయప్ప , నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అమరాపురంలో పంచాయితీ వైకాపా కన్వీనర్ జోగేంద్ర అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్ ఈ కార్యక్రమంలోఎంపీటీసీలు ధనుంజయ, నాగభూషణ్, సీనియర్ ఎంజారప్పతదితరులు పాల్గొన్నారు.

వినాయకచవితి వేడుకలను సామరస్యంగా జరుపుకోవాలి - ట్రైనీ ఎస్ఐ ప్రదీప్‌రాజ్

. ట్రైనీ ఎస్ఐ ప్రదీప్‌రాజ్

అమడగూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

అమడుగూరు మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను సామరస్యంగా జరుపుకోవా లని ట్రైనీ ఎస్ఐ ప్రదీప్‌రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వినాయక విగ్రహం ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల న్నారు. వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవా లన్నారు. మండల ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వేడుకల్లో బాణస ంచా, డిజెలు, లౌడ్‌స్పీకర్లు ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించమన్నారు. మండల కమిటీ వారే బాధ్యత వహించాలని చట్టాన్ని ఎవరైనా దిక్కరి ంచిన గొడవలకు పాల్పడినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రైనీ ఎస్ఐ పేర్కొన్నారు.

డిఎస్‌సిలో ఉద్యోగం సాధించిన మద్దె చంద్రశేఖర్

అడమగూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండలంలోని ఏ.పుట్లవాండ్లపల్లి గ్రామానికి చెందిన మద్దె చంద్రశేఖర్ డిఎస్‌సిలో ఎంపికై ఉద్యోగం సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన చంద్రశేఖర్ అమడగూరు ప్రగతి ప్రైవేట్ స్కూల్‌లో ఉపాధ్యాయునిగా పని చేస్తూ మరొక వైపు పట్టుదలతో కష్టపడి చదివి డిఎస్‌సిలో జిల్లా వ్యాప్తంగా 18వర్యాంక్‌తో ఉద్యోగం సంపాదించాడు. తమ బిడ్డకు ఉద్యోగం రావడం పట్ల తల్లితండ్రులు, విద్య నేర్పిన గురువులు, తోటి స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ యువత బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుని తమ గ్రామానికి విద్యనేర్పిన గురువులకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని ఆయన తెలియచేశారు. తనకు సహకరించిన వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

యువత క్రీడల్లో ముందుండాలి

- ట్రైనీ ఎస్ఐ ప్రదీప్‌రాజ్

బ్యాటింగ్ చేస్తూ టోర్నీని ప్రారంభిస్తున్న ట్రైనీ ఎస్ఐ

అమడగూరు. ఆగస్టు 24 ప్రభాతవార్త

యువత క్రీడల్లో ముందుండాలని ట్రైనీ ఎస్ఐ ప్రదీప్‌రాజ్ పేర్కొన్నారు. మండలంలోని కొట్టువారిపల్లి పంచాయతీ గువ్వలపల్లిలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ట్రైనీ ఎస్ఐ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్ఐ ప్రదీప్‌రాజ్ బ్యాటింగ్ చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడలతో మంచి ఆరోగ్యం మెరుగు పడుతుందని ట్రైనీ ఎస్ఐ పేర్కొన్నారు.

వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి - రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి

నిర్వాహకులతో మాట్లాడు తున్న సిఐ శివగంగాధర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్,

ఆగస్టు 24 ప్రభాతవార్త

వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలియచేశారు. ఆదివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో వినాయకుని మంటపాల నిర్వాహకులతో సమా వేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకు ండా మంటపాలను ఏర్పాటు చేసు కోవాలన్నారు. వినాయకుని విగ్ర హం ఏర్పాటుకు పోలీసుల అను మతి తప్పనిసరిగా తీసుకోవా ల న్నారు. వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సిఐ తెలియ చేశారు.

డీలర్ కు ఆర్థిక సాయం అందజేత

నాగేంద్రకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

కంబదూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త

కంబదూరు మండలం మంద గ్రామానికి చెందిన రేషన్ డీలర్ నాగేంద్ర అనారోగ్యంతో బాధపడు తున్న విషయం తెలుసుకున్న మండల డీలర్లు ఆదివారం ఆయనను పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం డీలర్ కుటుంబ సభ్యులకు మండల డీలర్లు తహశీల్దార్ బాలకిషన్ తో కలిసి రూ.20 వేల ,ఆరు వందల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో సి ఎస్ డి టి రాజశేఖర్, కంబదూరు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, ఉపాధ్యక్షుడు మారుతి తదితరు డీలర్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, ANANTAPUR SHAIK RAHAMATHULLA, (Old Name) S/o. ANANTAPUR SHAIK FAKRUDDIN, D.No. 10-6-340, Ranga Street, Uravakonda Town, Anantapur Dist. A.P. State - 515812, have changed my name to **ANANTAPUR SHAIK RAHAMTULLA** for all future purposes.

CHANGE OF NAME

I, NEELIMA REDDY MAYALURI (old name) W/o YASWANTH REDDY MARAKA residing 11-1-491, Krupananda Nagar Ananthapuramu, 515001, A.P. Changing my name from NEELIMA REDDY MAYALURI (old name) to NEELIMA MAYALURI (new name). Hence forth, I am being NEELIMA MAYALURI for all transactions

CHANGE OF NAME

I, VISHWANATHA REDDY MARAKA (old name) S/o NARAPPA REDDY residing at 2/174, TALAMARLA, Anantapur, Ananthapuramu, 515133, A.P. Changing my name from VISHWANATHA REDDY MARAKA (old name) to VISWANATHA REDDY MARAKA (new name). Hence forth, I am being VISWANATHA REDDY MARAKA for all transactions

CHANGE OF NAME

I, LAKSHMI NARAYANA RAYAPATI (old name) S/o KONDAIAH RAYAPATI residing at 18-691, Neeruganti Street, Old Town Anantapur, Ananthapuramu, 515001 A.P. Changing my name from LAKSHMI NARAYANA RAYAPATI (old name) to LAKSHMINARAYANA RAYAPATI (new name). Hence forth, I am being LAKSHMINARAYANA RAYAPATI for all transactions

CHANGE OF NAME

I, RAMA LAKSHMAMMA RAYAPATI (old name) W/o LAKSHMINARAYANA RAYAPATI residing at 18-691, Neeruganti Street, Old Town Anantapur, Ananthapuramu, 515001, A.P. Changing my name from RAMA LAKSHMAMMA RAYAPATI (old name) to RAMALAKSHMAMMA RAYAPATI (new name). Hence forth, I am being RAMALAKSHMAMMA RAYAPATI for all transactions

ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

నూతన జిల్లా కార్యవర్గం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా జయరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి.లక్ష్మినారాయణ, ఆర్థిక కార్యదర్శిగా ఎం.హరినాథ్, గౌరవాధ్యక్షులుగా యు.బాలమురళీ కృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కే.విజయ భాస్కర్ రెడ్డి, ఎం.మల్లి కార్జున, సీఎం నారా యణండ్డి, హెడ్ క్వార్టర్ సెక్రెటరీ డి.రోషన్ భాష, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జై. మదన్మోహన్‌రెడ్డి, మహిళ రిప్రజెంటివ్‌గా వసుంధర, మున్సిపాలిటీ ప్రతినిధిగా శామ్సన్, అనంతపూర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్‌గా బీసీ సుంకన్న, కళ్యాణదుర్గ డివిజన్ వైస్ ప్రెసి డెంట్‌గా ఈ. గోవిందప్ప, గుంతకల్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏం.సుం కన్న, అనంతపూర్ డివిజన్ జాయింట్ సెక్రెటరీగా పి.ఆర్.వి.ప్రసాద్, కళ్యా ణదుర్గ్ జాయింట్ సెక్రెటరీగా ఆదిశేషయ్య, గుంతకల్ జాయింట్ సెక్రెట రీగా ఎం. శివశంకర్ రెడ్డి, టెక్నికల్ కమిటీ సభ్యులుగా కే.వెంకటప్రసాద్, గోపాల్ నాయుడు, అబ్దుల్ మునాఫ్, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎం.విశ్వనాథ్, సూ ర్యనారాయణ, శంకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్ర మానికి శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ హాజరయ్యారు.

అర్చకులకు వినాయక చవితి కానుక

అర్చకులకు వినాయక చవితి కానుకలు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఆగష్టు 24 ప్రభాతవార్త

వినాయక చవితి పర్వదినాన్ని ముందుగానే పురస్కరించుకుంటూ అర్చకులకు వినాయక చవితి కానుకను చంద్రయాన్ సేవా సమితి ఆధ్వర్యంలో చంద్రశేఖర్, ముఖ్య అతిథిగా దిశా డిఎస్పీ మహబూబ్ బాషా, మైనారిటీ నాయకులు రిజ్వాన్, జిలాన్, లాల్ బాషా సమక్షంలో ఆజాద్ నగర్‌లో ఉన్న ఆదరణ సేవా హోమ్ నందు వితరణ చేయడం జరిగింది. తమకు వినాయక చవితి కానుకను అందించినందుకు గాను అర్చకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అందరూ కుల మతాలకు అతీతంగా వినాయకుని స్మరించాలని కోరడం జరిగింది.

ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం విజయవంతం

- ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన నిర్వాహకులు

మట్టి విగ్రహాలను అందజేస్తున్న దృశ్యాలు

అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక శ్రీనివాస్ నగర్ అనంతపూర్‌లో శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం స్నేహితుల సహాయ సహకారాలతో, శ్రీవారి సేవ గురించి దిగ్విజయంగా పూర్తి చేశారు. విగ్రహం తోపాటు క్లాత్ బ్యాగ్ కూడా అందజేశారు. శ్రీవారి సేవకులు, స్థానిక శ్రీనివాస నగర్ వాసులు, పట్టణ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములైనారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి, సేవకులు, ప్రకాష్, ముఖేష్, శివ, శంకు రెడ్డి, అనిల్, ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

ఆదివాసుల అభ్యున్నతికి తోడ్పాటు అందించండి

-సన్మాన కార్యక్రమంలో ఈటిఎఫ్ అధ్యక్షుడు వెంకటరామయ్య వినతి

గిరిజన సలహా మండలి సభ్యుడిని సన్మానిస్తున్న ఈటిఎఫ్ అధ్యక్షుడు వెంకటరామయ్య

అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఆదివాసులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి తోడ్పాటు అందించాలని గిరిజన సలహా మందలి సభ్యుడు వెంకటపతికి ఏకలవ్య ట్రైబ్స్ ఫెడరేషన్ (ఈటిఎఫ్) అనంతపురం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వై.వెంకట రామయ్య విజ్ఞప్తి చేశాడు. ఏపి గిరిజన మండలి సలహా సభ్యుడుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేయడం హర్షనీయమన్నాడు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం కర్నూలులో నిర్వహి చిన సన్మాన కార్యక్రమానికి ఈటిఎఫ్ అధ్యక్షుడు హాజరై మర్యాద పూర్వకంగా శాలువ కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సన్మాన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి,మాజీ జెడ్పీ చైర్మన్ బత్తి వెంకట రాముడులకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్‌మానిటరింగ్ కమిటి సభ్యుడు సాకే గోవింద్‌తో పాటు పలువురు ఈటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

క్రిమిసంహారక బేయర్ కామాలస్ ఆవిష్కరణ

క్రిమి సంహారక మందు బేయర్‌కాలమస్

అనంతపురం కల్చరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త

వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ రంగాలలో అత్యున్నత సామర్థ్యాలు కలిగిన అంతర్జాతీయ సంస్థ బేయర్ భారతీయ ఉద్యానవన రైతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వినూత్నమైన క్రిమిసం హారక మందు కామలస్‌ను విడుదల చేసినట్లు వెల్లడిం చింది. ఈ సందర్భంగా బేయర్ యొక్క క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు మాట్లాడుతూ.. ఆకు/కాయ తొలిచే, రసం పీల్చే కీటకాలను సమర్థవంతంగా నిర్వహించటంలో కామ లస్ తోడ్పడుతుందన్నారు. ఇది ఉద్యానవన పం టల సాగులో అవసరమైన తోడ్పాటును అందిస్తుందని, భారతదేశంలోని కీలకమైన రాష్ట్రాలలోని ఖరీదైన కూరగాయల మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన కామలస్ ఆగస్టు 2025 నుండి పంజాబ్, హర్యానా, ఉత్తరా ఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలలో అందుబాటులో ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి ఘన స్వాగతం

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి స్వాగతం పలుకుతున్న టిడిపి నేతలు

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి పూలబొకేను అందిస్తున్న వెలుగు సంఘం ఉద్యోగులు

శింగనమల, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి విజయోత్సవ సభ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెకు పూలబొకేను అందించి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి మహిళలు దగ్గరుండి విజయోత్సవ సభకు తీసుకెళ్తూ నృత్యాలు చేయడం ఆకట్టుకుంది. సమావేశం అనంతరం వెలుగు మహిళా సంఘం ఉద్యోగులు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి పూలబొ కేను అందించి ఎమ్మెల్యేతో సెల్ఫీలు దిగడానికి ఉత్సాహాన్ని కనబరిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణ మూర్తి, మాజీ జడ్పిటిసి శాలిని, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, టిడిపి సీనియర్ నాయకులు గోరంట్ల మారుతి నాయుడు, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, ఆయకట్టు సంఘం అధ్యక్షులు సత్యనా రాయణ, టీడీపీ నాయకురాలు బండారు కిన్నెరశ్రీ, లాయర్ ఈశ్వ ర్‌రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి, సమాసుల్ చంద్రమో హన్, సి.వెంకటేష్, మట్లగొంది అనిల్‌కుమార్, బిసి నాగేంద్ర, బండమీదపల్లి చెంద్రాయుడు, నగరూరు పెద్దన్న, తరిమెల విజయ్ కుమార్, శంకర్‌నారా యణ, జడేజా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి తరలివెళ్తున్న ఎన్టీఆర్ అభిమానులను అడ్డుకున్న పోలీసులు

- జై ఎన్టీఆర్ జైజై ఎన్టీఆర్ నినాదాలతో హోరెత్తిన జాతీయ రహదారి

- శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కాకుండా వివిధ పోలీస్‌స్టేషన్లకు అభిమానుల తరలింపు

ఎన్టీఆర్ అభిమానులను అడ్డుకున్న పోలీసులు.

పోలీసులతో వాగ్వివాదానికి దిగుతున్న ఎన్టీఆర్ ఆభిమానులు.

పామిడి, ఆగస్టు 24 ప్రభాతవార్త

సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ ఇంటిని ముట్టడించేందకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి తరలి వెళ్తున్న ఎన్టీఆర్ అభిమానులను ఆదివారం పామిడి జాతీయ రహదారిపై పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జై ఎన్టీఆర్ జైజై ఎన్టీఆర్ అంటూ ఆయన అభిమానుల నినాదాలతో జాతీయరహదారి హోరెత్తటంతో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కాకుండా పోలీసులు వందలాది ఎన్టీఆర్ అభిమానులను ఆరెస్టు చేసి పెద్దవడు గూరు, గుత్తి, గార్లదిన్నె పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈసందర్భంగా ఎన్టీ ఆర్ అభిమానులు మా ట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తింగా ఎన్టీఆర్ పిలుపు మేరకు అబి. మానులు తెలుగుదేశంపార్టీ గెలుపులో బాగస్వాములయ్యారని ఇది గుర్తించుకుని ప్రజాప్రతినిధులు బాద్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో నిమగ్నం అవ్వాలే కానీ మీ గెలుపుకు దొహదపడ్డ మ అభిమాన హీరో ఎన్టీఆర్‌పై అనుచిత వాఖ్యలు చేయటం ఎంత వరకూ సమంజసమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతి యుతంగా నిరసన తెలుపటానికి వెళ్తున్న మ మ్మ ల్ని పోలీసులు అడ్డుకోవటం దారుణం అని విమర్శించారు. ఒక్కసారి మా అభిమాన హీరో ఎన్టీఆర్ పిలు పునిస్తే ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ అనంతపురం లోనే కాదు రాష్ట్రంలో ఎక్కడకూడా తిరుగలేడన్నారు. ఇప్ప టికైనా ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు స్పందించి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటే శ్వరప్రసాద్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేసి ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీ నామా చేయించాలని లేనిపక్షంలో రాబోవు రోజుల్లో రెండు రాష్ట్రాలకు సంబందించిన లక్షలాది మంది ఎన్టీఆర్ అభిమానులందరూ జనసునామిగా మారి అనంతపురంను దిగ్భందిస్తామని హెచ్చరించారు.

ఏపిజిఇఎ నూతన కార్యవర్గం ఎంపిక

నూతన కార్యవర్గం ఎంపిక కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) జిల్లా కార్యాలయంలో జిల్లా మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఉద్యోగుల సమావేశం ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, ప్రధాన కార్య దర్శి ఎస్.రాములు నాయక్, రాష్ట్ర కార్యదర్శులు సాంబశివమ్మ, హను మంతు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జిల్లా మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఉద్యోగులు 150 మంది ఈ సమావేశానికి హాజరై ఏపీజీఏ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సమావేశం అనంతరము వారి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మూడు సంవత్సరాల కాలపరిమితి ఆయన సందర్భంగా కొత్త యూనియన్‌ని ఎన్నుకోవడం జరిగినది. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి సాంబశివమ్మ, ఎన్నికల అబ్జర్వర్‌గా రాష్ట్ర కార్యదర్శి హనుమంతు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ఎం.శ్రీనివాసులు (అనంతపురం), ప్రధాన కార్యదర్శిగా యు.విశ్వనాథ్, అనంతపురం (సిడి ఆసుపత్రి), కోశాధికారిగా ఏ.సుధీర్‌కుమార్(సింగనమల), ఉపాధ్యక్షులుగా హనుమంత రాయుడు (రాయదుర్గం), లక్ష్మిదేవి,(పామిడి)డి రామ సుబ్బమ్మ (సింగన మల)సహాయ కార్యదర్శులుగా పి కేశవ రాజు, (ఉరవకొండ)జి ప్రతాప్ (కొనకొండ్ల) కళ్యాణదుర్గం ఈసీ మెంబర్స్ గా 1. ఫక్రుద్దీన్ 2. ఎం.రామాంజులమ్మ ఉరవకొండ 3 కే.హేమలత పామిడి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికల పత్రాన్ని ఏపీజీఏ అధ్యక్షులు గోపికృష్ణ, కార్యదర్శి రామునాయక్ అందించే కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

ఫెర్టిలైజర్ దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల విస్తృత తనిఖీలు

ఫర్టిలైజర్స్ దుకాణాలపై విస్తృత దాడులు చేసిన విజిలెన్స్ అధికారులు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 24 ప్రభాతవార్త అనంతపురము ఉమ్మడి జిల్లా విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారి శ్రీ.శి.గి.తి. ప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం అనంతపురము జిల్లా మరియు శ్రీ సత్య సాయి జిల్లాలలో ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించడమైనది. ఇందులో భాగముగా ఆరు ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేయడమైనది. తనిఖీలలో భౌతిక నిలువలు, ఈ పాస్ మిషన్ లో వున్న నిలువలతో పోల్చి చూసినపుడు స్వల్ప వ్యత్యాసాలు గుర్తించడం జరిగినది. ఇది క్లాస్ 3 4, నీదివీ క్ష్మి, 1985 మేరకు రూ.15.37 లక్షల విలువ గల వివిధ రకముల 60.18 మెట్రిక్ టన్నులు ఎరువులను తాత్కాలికంగా అమ్మకం నిలుపుదల చేయమని సంబంధిత వ్యవసాయాధికారుల ద్వారా నోటిసు ఇవ్వడం జరిగిందని చెప్పారు. యూరియాను కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు అమ్మడం, స్టాకు వున్నా నో స్టాక్ బోర్డు పెట్టడం లాంటివి చేసి రైతులకు ఇబ్బందులు గురిచేసిన ఎడలా సంబదిత బాధ్యులపై భారతీయ న్యాయ సంహిత చట్టం, 2023, సీ.ది.పీ., 1985 మరియు ఈసీ యాక్ట్ 1955 మేరకు కఠినమైన చర్యలు తీసుకోబడును అని ప్రాంతీయ నిఘా అధికారి శ్రీ.శి.గి.తి. ప్రసాద్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో ది।లు కే. శ్రీనివా సులు, ఎస్. జమాల్ బాష; వ్యవసాదికారి జే. వాసు ప్రకాష్; దీదిగివీ బి.సురేష్ కుమార్; ళీ.।. లు జి. గోపా లుడు, ఎస్.నరేంద్ర భూపతి, విజిలెన్సు సిబ్బంది మరియు వ్యవసాయా దికారులు శ్రీ శ్యాం సుందర్ రెడ్డి , శ్రీ ఓబిరెడ్డి లు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణం లో నిర్వహించాలి అర్బన్ డిఎస్పి

వినాయక ఉత్సవాల గురించి మాట్లాడుతున్న డీఎస్పీ వి.శ్రీనివాసరావు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 24 ప్రభాతవార్త

అన్ని మతాల పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో ఆదివారం అనంతపురం డీఎస్పీ ఆఫీస్ లో నగర పోలీసుల శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్సవాల ప్రశాంత నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు, మత పెద్దలు సహకరించాలని అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాస రావు చెప్పారు. గణేష్ మంటపాలు, పందిళ్ళ ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలి. గణేశ్ ఉత్సవాల నిర్వహణలో అల్లర్లు, ఘర్షణలకు తావు లేకుండా సభ్యులు బాధ్యత గా ఉండాలి. సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగు డాన్సులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామని....మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచా రాలపై స్పందించరాదు అన్నారు.

పిల్లలపై వేధింపుల కేసులను నివారించడానికి అధికారుల సహకారం అవసరం : మహమ్మద్ హరిస్ సుమెర్

ఫోక్సో చట్టం అమలుపై కలబురిగి డివిజనల్ స్థాయి సమాలోచనల సభలో జడ్పీ సీఈఓ మహమ్మద్ సుమెర్

సభలో ప్రసంగిస్తున్న జెడ్పి సీఈఓ మహమ్మద్ సుమెర్

బళ్లారి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):

పిల్లలపై వేధింపులను నియంత్రించేందుకు వివిధ శాఖలు కలిసి పనిచేయాలని, పరస్పర సహకారంతో కార్యాచరణ జరపాలని బళ్లారి జడ్పీ సీఈవో మహమ్మద్ హరిస్ సుమెర్ అన్నారు. బెంగళూరులోని బాలల రక్షణ డైరెక్టరేట్, జిల్లా పరిపాలన, జిల్లా పంచాయతీ, జిల్లా న్యాయ సేవల అథారి టీ, మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, జిల్లా బాలల రక్షణ యూనిట్, బళ్లారి ఎన్‌ఫోర్స్మ్ ప్రోయాక్టివ్ హెల్త్ ట్రస్ట్, బెంగళూరు ఆధ్వర్యంలో శనివారం నగరంలోని జిల్లా పంచాయతీలోని నజీర్ సాబ్ హాల్‌లో జిల్లా బాలల రక్షణ అధికారులు, బాలల సంక్షేమ కమిటీ చైర్మన్‌లు, ప్రత్యేక బాలల పోలీసు యూనిట్, ప్రభుత్వ ప్రాసిక్యూటర్లు, వైద్య అధికారులు, బాలల సంక్షేమ సంస్థల సూపరింటెండెంట్లు, లీగల్ ఇన్‌స్పెక్టర్లు, సహాయక వ్యక్తులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల కోసం బెంగళూరులోని బాలల రక్షణ డైరెక్టరేట్, జిల్లా పరిపాలన, జిల్లా పంచాయతీ, జిల్లా న్యాయ సేవల అథారి టీ, మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, బళ్లారి జిల్లా బాలల రక్షణ యూనిట్ మరియు ఎన్‌ఫోర్స్మ్ ప్రోయాక్టివ్ హెల్త్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఒక రోజు సమాలోచనల సమావేశాన్ని ఆయన ప్రారంభిం చారు. బాలల రక్షణ కోసం అనేక ప్రభుత్వ శాఖలు భాగస్వాములుగా పనిచేస్తున్నాయి. గ్రామ పంచాయతీ స్థాయిలో మహిళా, శిశు రక్షణ కమిటీలు ఏర్పడ్డాయని, అవి చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. స్థానిక పంచాయతీ సంబంధిత అధికారులు పాఠశాలలను సందర్శించి పిల్లల హాజరు, వారి భద్రతను గమనించాలి. పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఉపయోగించి ఆన్ లైన్ లో అవగాహన కల్పించడంలో జిల్లా బాలల రక్షణ విభాగం, జిల్లా పోలీస్ శాఖ, విద్యాశాఖలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సభలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవలు ప్రాధికారం అధ్యక్షుడు, న్యాయమూర్తి రాజేష్ హోసమని మాట్లాడుతూ పిల్లలపై లైంగిక వేధింపులు, దౌర్జన్యాల ఘటనలు జరిగినట్లుగా నిర్ధారణ అయితే వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోక్సో చట్టం ఒక ప్రత్యేకమైన చట్టం ఈ చట్టం కింద అరెస్ట్ అయిన నేరస్తులకు 3 నుంచి జీవితకాలం వరకు శిక్ష విధించే అవకాశం ఉన్నదన్నారు. పోక్సో చట్టం గురించి ప్రజల్లో సరైన అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉంది. ఈ దిశలో ఆయా ప్రభుత్వ శాఖలు పరస్పర సహకారంతో కమ్యూనికేషన్ కలిగి ఉండాలన్నారు. జిల్లా బాలల రక్షణ విభాగం అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు సభలో తమ అభిప్రాయాలు వెల్లడించారు.

లేపాక్షి ఆలయ శిల్పకళ అద్భుతం

- సిబిఐ న్యాయమూర్తి గజానన్ భట్

మెమొంటో అందచేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్

లేపాక్షి, ఆగస్టు 24 ప్రభాతవార్త

లేపాక్షి ఆలయశిల్పకళా సంపద అద్భుతంగా వుందని, ఇటువంటి పుణ్య క్షేత్రాలను సందర్శించడం ద్వారా మన సంస్కృతి, వారసత్వం పట్ల అవగాహన పెరుగుతుందని సిబిఐ న్యాయమూర్తి గజానన్ భట్ పేర్కొ న్నారు. ఆదివారం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు లక్ష్మీనరసి ంహశర్మ, శ్రీనివాస్‌కుమారులు ఆలయ అతిథిమర్యాదలతో ఆలయంలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, సీతమ్మపాదం, లేపాక్షి ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం శ్రీదుర్గా, వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.

సీఎం పర్యటనకు స్థల పరిశీలన

సీఎం చం జిల్లా పర్యటన సందర్భంగా స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ

గార్లదిన్నె, ఆగష్టు 24 ప్రభాత వార్త:

సెప్టెంబర్ మొదటివారంలో సీఎం చంద్రబాబు జిల్లా పర్యటన సందర్భంగా అనంతపురం రూరల్ పరిధిలోని కందుకూరు, గార్లదిన్నె మండలంలోని కనుం పల్లి గ్రామాల వద్ద స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,జిల్లా ఎస్పీ పి.జగదీష్. .త్వరితగతిన స్థలాన్ని గుర్తించాలని అధికారుల కు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో అనంత పురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు, అనంతపురం, అనంత పురం రూరల్, గార్లదిన్నె మండలాల తహసిల్దార్లు హరికుమార్, మోహన్ రావు, ఈరమ్మ, ఎస్సైలు విజయ్ కుమార్, మహ్మద్ గౌస్ భాష తదితరులు పాల్గొన్నారు.

శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేకపూజలు

కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న పృథ్వినాథ్‌రెడ్డి

పెద్దపప్పూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీచక్రభీమలింగేశ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్ పాల్గొన్నారు.

తాడిపత్రి నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కృషి అభినందనీయం - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సభలో ప్రసంగిస్తున్న జెడ్పి సీఈఓ మహమ్మద్ సుమెర్

తాడిపత్రిటౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో బిజెపి బలోపేతానికి కృషి చేయడం అభినందనీయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి భాజపా యువమోర్చా సామాజిక మాధ్యమ రాష్ట్ర కో కన్వీనర్ గజ్జల పృథ్వినాథ్‌రెడ్డిని అభినందించారు. ఆదివారం శ్రీవారి దర్శనానికి తిరుమలకు వచ్చిన కిషన్‌రెడ్డిని రేణిగుంట విమానాశ్ర యంలో పృథ్వీనా థ్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని శాలువా కప్పి సత్కరించారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో పార్టీని విస్తరించడానికి, యువతలో దేశభక్తిని, దైవభక్తిని పెంపొందించడానికి సోషల్ మీడియాను మంచి వేదికగా వినియోగించుకుంటున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి తెలియచేసినట్లు పృథ్వినాథ్‌రెడ్డి పేర్కొన్నారు. భాజపా బలోపేతానికి తాము చేస్తున్న కృషిని కిషన్‌రెడ్డి ప్రత్యే